నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్
1
సోమవారం | 10 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

సిలువ గుట్ట జాతరలో స్పీకర్ గడ్డం ప్రసాద్..



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం గ్రామ శివారులో గుట్టపై ఘనంగా జరుగుతున్న సిలువ గుట్ట జాతరలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదివారం పాల్గొన్నారు. ప్రతీయేడు ఫిబ్రవరి రెండో శని, ఆదివారాల్లో ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ప్రతీసారి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొంటారు. అలాగే ఈసారి స్పీకర్ పాల్గొని మాట్లాడుతూ.. ఏడు సంఘాల జాతర నిర్వహించడం.. పెద్దఎత్తున ప్రజలు హాజరై రాత్రంతా అక్కడే ఉండి ఆరాధన చేయడం ఎంతో ఆనందాన్ని ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదన్నారు. అందరికీ పుట్ట జాతర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య విద్యార్థిని హిందూ ప్రియకు సత్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి:

సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి సమీపంలో గల పార్వతి ఫంక్షన్ హాలులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూచిపూడి విద్యార్థిని బి .హిందూ ప్రియ నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బి.హిందూ ప్రియను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వాహకులు అభినందించి, శాలువాతో కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.హిందూప్రియ నృత్య ప్రదర్శనలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నటరాజ స్ఫూర్తి డాన్స్ అకాడమీ కూచిపూడి విద్యార్థులు శ్రీయుక్త సుదీక్ష, వాసవి క్లబ్ సభ్యులు తోపాజి అనంతకిషన్, పుల్లూరి ప్రకాశ్, చందా శ్రీధర్, వనం నరేందర్, ప్రదీప్, కొంపల్లి విద్యాసాగర్, కటకం శ్రీనివాస్, నామ శ్రీనివాస్, నామ పద్మ, చందా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బీసీలను ప్రభుత్వం మోసం చేస్తే ఊరుకోం



నవతెలంగాణ-శివ్వంపేట

రాష్ట్రంలోని జనాభాలో అధిక శాతం కలిగి ఉన్న బీసీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరోసారి మోసం చేయాలని కుట్రలు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బోగస్ సర్వే నిర్వహించి బీసీ జనాభాను తక్కువ చేసి చూపుతోందని మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు ప్రభుత్వం కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఎంతో వెనకబడిన బీసీలను ప్రభుత్వం అన్ని విధాలా మోసం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు మౌనంగా ఉండడంతో బీసీ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. బీసీలకు ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే కేసీఆర్ నాయకత్వంలో గులాబీ శ్రేణులు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, మాజీ సర్పంచ్ కల్లూరి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, పద్మవెంకటేష్, బాసంపల్లి సుదర్శన్ గౌడ్, దొడ్ల అశోక్, ముద్దగల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

అర్థరాత్రి ఘటనతో శవం నుజ్జునుజ్జు

నవతెలంగాణ-హవేలీఘనపూర్

మెదక్-బోధన్ ప్రధాన రహదారి పై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన మండల మండల పరిధిలోని ఔరంగాబాద్ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. హవేలిఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మెదక్ పట్టణంలోని ఫతే నగర్‌కు చెందిన రహీం(27) శనివారం రాత్రి ఇంటి వద్ద నుంచి స్నేహితుల వద్దకి వెళ్ళాడు. దాబాలో తిని వస్తానని స్నేహితులకు చెప్పి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుని హవేలి ఘనపూర్‌లో ఉన్న దాబాకు అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో ఔరంగాబాద్ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర గార్డెన్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి ఢీకొని రహీంపై నుంచి వాహనం వెళ్లడంతో మృతదేహం నుజ్జునుజ్జయింది. ఆదివారం విషయం తెలుసుకున్న హవేలీ ఘనపూర్ పోలీసులు సంఘటన స్థలం వద్దనే. శవ పంచనామా నిర్వహించి అక్కడే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా రవీంద్ర గుప్త



నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో తూప్రాన్ పట్టణానికి చెందిన పల్లేర్ల రవీంద్ర గుప్తా మెదక్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులుగా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

కాలేజీకి వెళ్తామని చెప్పిన విద్యార్థి అదృశ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం బ్రాహ్మణవాడకు చెందిన విద్యార్థి కళాశాలకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం పట్టణానికి చెందిన జాలా వాణిశ్రీ కుమారుడు జాల రిషిక్ రెడ్డి (22) బీవీఆర్ఐటీలో చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రాజెక్టు వర్క్ సబ్మిట్ చేయాలని బీవీఆర్ఐటి కాలేజీకి వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లి న రిషిక్ రెడ్డి రాత్రి అయిన ఇంటికి రాలేదు. దీంతో విద్యార్థి కుటుంబ సభ్యులు బంధువుల దగ్గర , స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేకపోయింది. ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో రిషిక్ రెడ్డి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు, పోలీసులు కోరారు.

వరుసగా పశువుల దొంగతనాలు

అరికట్టడంలో పోలీసులు విఫలం

నవతెలంగాణ-మర్కుక్





మండలంలోని చేబర్తి, నర్సన్నపేట, అంగడికిష్టాపూర్ గ్రామాలలో పశువుల దొంగతనాలు వరుసగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా పశువులను దొంగిలిస్తున్నారు. ఇటీవల వారం రోజుల క్రితం అంగడికిష్టాపూర్ గ్రామానికి చెందిన మన్నె అంజనేయులు ఆవు, చేబర్తి గ్రామానికి చెందిన కొండ యాదగిరి ఎద్దులను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. వారం రోజులు తిరగ ముందే మళ్లీ శుక్రవారం అర్ధరాత్రి నర్సన్నపేట గ్రామానికి చెందిన కానుగంటి రాజిరెడ్డికి చెందిన రెండు ఎద్దులను, ఒక ఆవును, చేబర్తి గ్రామానికి చెందిన గ్యారా శ్రీశైలం రెండు ఎద్దులను గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు. వరసగా పశువుల దొంగతనాలకు పాల్పడడంతో రైతులు అందోళన చెందుతూ భయ భయభ్రాంతులను గురవుతున్నారు. ఈ విషయపై మర్కుక్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాదుడే కరువయ్యారని బాధిత రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ రవాణా అంతా పోలీసుల నిఘా తక్కువ ఉండే అర్ధ రాత్రి సమయంలో జరుగుతుండడం వల్ల గుట్టుచప్పుడు కాకుండా పశు రవాణా కొనసాగిస్తున్నారు. ఈ విషయమై మర్కుక్ ఎస్ఐ దామోదర్‌ను నవతెలంగాణ విలేకరి వివరణ కోరగా ఈ విషయమై రైతులు తన గ్రామాలలో పశువుల దొంగతనాలు జరుతున్నాయని దరఖాస్తు చేసుసుకున్నారని, దీనిపై దర్యాప్తు కొనసాగిస్తున్నామని నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు.

సన్నకారు రైతులపై ఇండస్ట్రియల్ పార్క్ పిడుగు





- అరెకరం, ఎకరం సాగు చేసుకుంటున్న రైతులు
- భూములు ఇచ్చేందుకు ముందుకు రాని రైతులు
- పార్క్ పేరుతో జీవనాధారం లేకుండా చేసే కుట్రలు
- ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

పారిశ్రామిక పార్కు కారిడార్ పేరుతో 124.36 ఎకరాల భూమిని దశాబ్దాల కాలువ నాటి చిన్న చిన్న కమతాలతో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న రైతుల పొట్ట కొట్టేందుకు అధికారులు, అధికార పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్న రైతుల పొట్ట కొట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని తోటపల్లి, చౌటపల్లి, జనగామ గ్రామ శివారులో గల అసైన్డ్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టేందుకు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ సన్నాహాలు చేస్తున్నారు.

చౌటపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి, తోటపల్లి గ్రామ శివారులోని ఎస్సీ కార్పొరేషన్ భూమితో పాటు జనగామ శివారులోని పట్టా భూముల ను తీసుకునేం దుకు నోటిఫికేషన్ జారీ చేశారు. కానీ ఇందులో సగం కంటే ఎక్కువ మంది రైతులు భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. కొద్దిమంది ఎలాంటి భూములు లేనివాళ్లు, అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన వారు అసలే భూమిలేని వాళ్లు, వాళ్ల పేరుపై భూమి ఉన్నట్లు ధృవీకరిస్తూ మేము ఇస్తున్నామంటూ అంగీకారం తెలపడంతో ఇక్కడ రైతులందరూ ఒప్పుకొన్నట్లు అధికారులు భావిస్తున్నారు. కానీ 75శాతం మంది రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఒక్కో రైతుకు 10 గుంటల నుంచి ఎకరం, రెండు ఎకరాల భూమి మాత్రమే ఉంది. ఈ భూమి పోతే ఆ రైతులకు జీవనాధారం పూర్తిగా లేకుండా పోతుంది. భూములకు ఎంత పరిహారం ఇచ్చిన కొద్దిరోజులే కదా. ఎంత పరిహారం ఇచ్చిన భూమి తిరిగిరాదని, జీవనాధారం ఉండదనే భయంతో భూములు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నారు.

పత్రిక ప్రకటన..ఆగ్రహించిన రైతులు..

పరిహారం విషయాన్ని అధికారుల కు స్పష్టంగా తెలియజేసినప్పటికీ ఓ దినపత్రి కలో 124.36 ఎకరాలకు రైతుల పేర్లతో భూములు తీసుకుంటున్నట్లు నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రకటన చేయడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న భూములను లాకుంటే మేము ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ఉండి మాలాంటి పేద రైతుల పొట్టగొట్టే ప్రయత్నం చేయడం పట్ల అసాహసం వ్యక్తం చేస్తున్నారు.

జోలికి వస్తే ఆందోళన..

ఇప్పటికైనా అధికారులు రైతుల అభిప్రాయాన్ని పరిగణంలోకి తీసుకొని ఇండస్ట్రియల్ పార్క్ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతున్నారు. రైతుల అభిప్రాయాన్ని పరిగణంలోకి తీసుకోకుంటే ఎట్టి పరిస్థితుల్లోనూ భూములను ఇచ్చేది లేదని తేల్చి చెప్తున్నారు. రాబోయే రోజుల్లో భూముల జోలికి వస్తే ఆందోళన ఉధృతం చేసేందుకు కూడా రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో చౌటపల్లిలోని పేద దళిత బలహీన వర్గాల రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది. ఇండస్ట్రి య ల్ పార్క్ వచ్చే ప్రయోజనం కంటే భూములు కోల్పోతే అయ్యే నష్టమే ఎక్కువ ఉంటుంది. కాబట్టి ఇండస్ట్రియల్ పార్క్ మరోచోట పెట్టాలని గ్రామ రైతులు కోరుతున్నారు. లేదంటే ఎంత మంది రైతులు భూము లు పార్కు కోసం ఇస్తారో ఆ భూము ల్లోనే ఇండస్ట్రియ ల్ పార్క్ పెట్టుకో వాలని, మా భూములను మా త్రం ముట్టుకోవద్దని కోరుచున్నారు.

భూ సేకరణ కష్టతరం..

చౌటపల్లి గ్రామ ఇండస్ట్రియల్ పార్క్ భూముల సేకరణ ప్రక్రియ అనేది రాబోయే రోజుల్లో కష్టతరంగా మారే అవకాశం కనిపిస్తుంది. రైతులు ఎట్టి పరిస్థితుల్లో భూమిని ఇచ్చేది లేదని భీష్మించుకోవడం, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూములు లాక్కోవాలని ప్రయత్నం చేయడం ఈ పరిస్థితి చూస్తుంటే భూ సేకరణ ప్రక్రియ అనేది తీవ్ర రూపం దాల్చే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికైనా సభ పెట్టి రైతుల అభిప్రాయం ప్రకారం భూములు తీసుకోవా లని గ్రామ రైతుల కోరుతున్నారు. లేకుంటే ఎంతటి పోరా టాల కైనా సిద్ధంగా ఉన్నామని గ్రామ రైతులు హెచ్చరిస్తున్నారు.





ఉన్న భూమి తీసుకుంటే ఎలా బతకాలి



మా తాతల కాలం నుంచి ప్రభుత్వం ఇచ్చిన 32 గుంటల భూమి దున్నుకుంటున్నాము. ఉన్న భూమి పోతే నేను ఏమి దున్నకోని బతకాలి..? నాకు ఉన్నదే ఆ భూమి ఇప్పుడు ఆ భూమి తీసుకుంటే మా బతుకులు ఎలా..? ప్రభుత్వం పేదల బతుకులు మారడం కోసం భూములు ఇవ్వాలి. ఇచ్చిన భూమిలో లాక్కోవడం ఇప్పటికైనా మానుకోవాలి.

-వైనాల శ్రీనివాస్

ఉన్నది 10 గుంటలు తీసుకుంటే ఎలా..?



చౌటపల్లి గ్రామంలోని 312 సర్వే నంబర్లు నాకు 10 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఉన్నదే 10 గుంటలు మా భూములు వారి పంట సాగు చేసుకుంటున్న. రోడ్డు పక్కనే ఉన్న భూమి భవిష్యత్తులో చాలా డిమాండ్ ఉంటుంది. ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూములను తీసుకునేందుకు కుట్రలు చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల భూములను తీసుకోకుండా ఇంకెక్కడైనా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసుకోవాలి.

-గాదర్ల నాగభూషణం

ఇచ్చిన భూములను తీసుకోవడం బాధాకరం



ఆనాడు పేదల కోసం ఇందిరమ్మ హయాంలో భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది. పేద ప్రజలు ఇందిరమ్మ పేరు చెప్పుకొని భూములు దున్నుకుంటున్నారు. ఆ భూముల్లో ఇప్పటి ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని పేదల భూములు తీసుకోవడం బాధాకరం. ఎన్నో ఏండ్ల నుంచి భూమి దున్నుకొని బతుకుతున్నాం. ప్రభుత్వం, హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ పేద ప్రజల, సన్నకారు రైతుల భవిష్యత్తులో ఆలోచించి నోటిఫికేషన్ రద్దు చేయాలి. హుస్నాబాద్ నియోజక వర్గంలో నిరుపయోగంగా చాలా ప్రభుత్వ భూములు ఉన్నాయి.

-ఇల్లందుల జంపయ్య

ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో నష్టం



చౌటపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసే ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో సామాన్య రైతులకు నష్టం జరుగుతుంది. గ్రామానికి ఆ భూమి ప్రధానమైనది. చౌటపల్లి గ్రామస్తులు ఎవరు ఇల్లు కట్టుకోవాలన్న, సాగు చేసుకున్న భూములు ఉంటే రాబోయే రోజుల చాలా డిమాండ్ ఉంటుంది. పార్కు ఏర్పాటుతో గ్రామలో ఉన్న ప్రభుత్వ భూమి మొత్తం కోల్పోతున్నాం. ఇండస్ట్రియల్ పార్కులో తోటపల్లి శివారులో పోయే రోడ్డు పక్కన ప్లాట్లు కూడా ఉన్నాయి. రోడ్డుకు డెవలప్మెంట్ అవుతుంది అనుకున్న సమయంలో పార్కు ఏర్పాటు చేయడం రైతులకు నష్టం. సన్న చిన్న కారు రైతులు భూములు కోల్పోయి రోడ్డున పడతాయి. ప్రభుత్వం ఇప్పటికైనా పునర్ ఆలోచించుకోని పార్క్ ఏర్పాటును విరమించుకోవాలి.

-గంటల రామచంద్రం

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్
- నేడు ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి చూపిం దని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ అన్నారు. ఈ నేపథ్యంలో నేడు ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి సుందరయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి' చేయి చూపిందన్నారు. విద్యను మరింత కార్పోరేట్, ప్రయివే టు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్లో చర్యలు తీసు కుందన్నారు. జీడిపిలో 0.5శాతం విద్యారంగానికి ప్రతిపా దించిన బడ్జెట్ కంటే బడ్జెట్‌లో 2శాతం తక్కువ కేటాయిం పులతో, ప్రభుత్వం ఇచ్చిన "100 శాతం మంచి నాణ్యమైన పాఠశాల విద్య' 'సమ్మిళిత వృద్ధి' అనే దాని వాగ్దానం విఫలమైందన్నారు. పి.ఎం.-పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయిం చిన దానిలో ఉంది) గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2శాతం పెరిగింద'న్నారు. రూ.1,2467.39 కోట్ల నుంచి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయన్నారు. ఈ నిధులు ఏమాత్రం విద్యాభివృద్ధి కోసం సరిపోవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఇచ్చిన హామీలైన జిల్లాకో నవో దయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదన్నారు. రాష్ట్రాల హక్కులు లాక్కుని విద్య కేంద్రీకరణ కోసం, కార్పోరేటీకరణ కోసం పూనుకుంటున్నదని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో నేడు హైదరా బాదు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో విద్యార్థులు పెద్దఎ త్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.రాజేష్ ఎర్రోళ్ల, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వాణి, జిల్లా కమిటీ సభ్యులు, విష్ణువర్ధన్, నాయకులు మల్లేశం, దుర్గ ప్రసాద్, రవి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



కులమతాల అతీతంగా పశువుల సంత జాతర

- జాతరలో పాల్గొన్న ఎంపీ సురేష్ షెట్కార్

నవతెలంగాణ-న్యాల్‌కల్

హజ్రత్ పీర్ గెబ్ సాయ్‌బ్ దర్గా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన పశువుల సంత జాతరకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, టీజీఐడీసీ మాజీ చైర్మెన్ తన్వీర్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. హెూతి గిరిజమ్మ అడివప్ప జ్ఞాపకార్థం మేరకు న్యాల్‌కల్ గ్రామస్తుడు హెూతి బసవరాజ్ మేలైన పశువులకు బహుమ తుల దాతగా ముందుకొచ్చారు. ఉత్తమ పశువులు మొదటి బహుమతి పొందిన ఎద్దు రూ.3.50 లక్షలకు సంతలో అమ్మకం పోయింది. కాగా ఉత్తమ పశువులకు ఎంపిక చేసిన మొదటి, రెండో బహుమతులను ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, బహుమతి దాత హెూతి బసవరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల చేతుల మీదుగా పశుపోషకులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈ జాతర కు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారన్నారు. వ్యవసాయాన్ని, పశు పోషణను మరింత పెంచేందుకు ప్రతీయేడు ఈ జాతర కొనసా గించడం ఎంతో అభినందనీయమన్నారు. అంతకు ముందు ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గాను దర్శించుకున్నారు. ఎంపీ, అధికార పార్టీ నాయకులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలు వా, పూలమాలతో ఘనంగాసన్మానించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు సిద్ధిలింగ యస్వామి.. న్యాల్‌కల్ నుండి దర్గా వరకు బీటి రోడ్డు మంజూరు చేయాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన వెంటనే స్పందించి.. న్యాల్‌కల్ నుండి దర్గా వరకు ఫార్మేషన్ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ ముఖ్య శ్రేణులు, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్లు తన్వీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, సొసైటీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మాజీ జెడ్పిటిసి చంద్రప్ప, గౌసోద్దీన్, గుణవంత్ పాటిల్, రాములు, రఫీయేద్దీన్ , కమిటీ సభ్యులు యూను స్ఖాన్, మక్సుద్, ప్రజలు తదితరులున్నారు.



దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్ రిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం హనుమాన్ నగర్‌కి చెందిన వ్యక్తిని దొంగతనం కేసులో అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ యస్.రమేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జనవరి 31న మధ్యాహ్నం 3.00 గంటలకు సంగారెడ్డి పట్టణం శ్రీనగర్ కాలనికి చెందిన ఖైసర్ పాష తన కుటుంబ సబ్యులతో కలిసి హైదరాబాద్‌లోని వారి బంధువుల ఫంక్షన్‌కు వెళ్లారు. ఇంటికి తాళం వేసి వెళ్ళి తిరిగి ఫిబ్రవరి 2వ తేదిన ఉదయం 9.00 గంటలకు వచ్చి చూడగా, తన ఇంటి తాళం పగలకొట్టి కనిపించింది. ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలతో పాటు టీవీ, ఇతర వస్తువులు దొంగతనానికి గురయ్యాయని గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయగా, పోలీసులు జరిపిన దర్యాప్తులో దొంగతనానికి పాల్పడిన హనుమాన్ నగర్‌కు చెందిన ఎండి రఫిక్‌గా గుర్తించి అతన్ని అరెస్ట్ చేసి విచారణ జరిపారు. నిందితుడు దొంగిలించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకొని, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌చు పంపామని ఎస్ఐ తెలిపారు.

పద్మశాలి సంఘం కృషి అభినందనీయం



నవతెలంగాణ-జహీరాబాద్

సమాజంలో మార్పునకు పద్మశాలి సంఘం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఆదివారం జరిగిన పద్మశాలి కులస్తుల వనభోజనాల కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పద్మశాలి కుల స్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే ద్వారా బీసీల్లోని అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, రాములు నేత, ఐఎన్టియుసీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, నాయకులు ఎయంసి డైరెక్టర్ శేఖర్, సాంసాన్, రాచయ్య, ఇనాయిత్, మొయిజ్, గౌస్ భాయ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు జానార్దన్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

జోగిపేటలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘ వ్యవ స్థాపకులు సామల యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అందోల్ మండల శాఖ అర్బన్ అధ్యక్షులు నరోత్తం కుమార్ మాట్లాడుతూ.. పీఆర్టీయూ సంఘం ఆవిర్భవించి 54 ఏండ్లు పూర్తి చేసుకున్నదన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడి వాటి పరిష్కారానికై సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అందోలు రూరల్ అధ్యక్షులు రాజమల్లు, సంఘ బాధ్యులు శాంతకుమారి, త్రినాధ రావు, ఎన్ సంతోష్ కుమార్, యన్.నరేందర్, వి.వీరేశం, విశ్రాంత ఉపాధ్యాయులు మధుసూదన్, ప్రేమ్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నూతన దుకాణం పూజలో పాల్గొన్న మాజీ మంత్రి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో ఏఎంసీ డైరెక్టర్ శంకర్ పటేల్ నూతన దుకాణం పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగాష్టమా సభ్యులు చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బసవదల సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, ఖాజామియా, మొయిజ్, సంసాన్, ఇనాయత్, ఐన్టియూసీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఎయంసి డైరెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైరన్ల మోత



హడలిపోతున్న ప్రజలు

- అనుమతులు లేకున్నా వాహనాలకు బిగింపు

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రయివేటు వాహనాలకు సైతం యథేచ్ఛగా సైరన్‌లు బిగించుకుని రోడ్లపై పెద్ద ఎత్తున శబ్దాలు చేస్తుండడంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. పోలీస్ స్టేషన్ల ముందు, ప్రజా ప్రతినిధుల కాల్మెట్లలో సైతం ప్రయివేటు వాహన యజమానులు తమ వాహ నాల్లో అక్రమంగా సైరన్లను బిగించుకుంటున్నారు. రోడ్లపై ఒక్కసారిగా సైరన్‌లు మోగుతుండడంతో.. ఉన్నతాధికారులో, ముఖ్యమైన ప్రజా ప్రతినిధులో అని మిగతా వాహనదారులు రోడ్డు పక్కకి జరిగి సైడ్ ఇస్తున్నారు. తీరా చూస్తే వాళ్లు ఓ సాధారణ నాయకుడు అని తెలిసి బిత్తరపోతున్నారు. కొంత రాజకీయ పలుకుబడి ఉన్న వారు సైతం తమ ప్రయివేటు వాహనాల్లో అంబులెన్స్, పోలీస్ లాంటి రకరకాల సైరన్లను బిగించుకుంటున్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సైతం వారి వాహనాలకు సైడ్ ఇవ్వడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా సిగ్నల్ వద్ద, టోల్ ప్లాజాల వద్ద, పట్టణ ప్రాంతాల్లో, రద్దీగా ఉన్నచోట్ల, ట్రాఫిక్ జామ్ అయినచోట్ల ఈ ప్రయివేటు వాహనదారులు సైరన్లను మోగించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా జిల్లాలోని జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, జోగిపేట్, పటాన్చెరు, ఇస్నాపూర్‌లలోని పట్టణ ప్రాంతాల్లో అక్రమ సైరన్ల మోత బాగా వినిపి స్తున్నట్టు ప్రయాణికులు చెబుతున్నారు. ప్రయివేటు వాహనాలకు సైతం అంబులెన్స్ సైరన్ ఉండడంతో.. ప్రజలు వెంటనే దారి ఇస్తున్నారు. కానీ కొందరు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా సైరన్‌లను ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి..అక్రమంగా ప్రయివేటు వాహనాలకు ఏర్పాటు చేసుకున్న సైరన్‌లను తొలగించాలని కోరుతున్నారు.



సిలువగుట్ట జాతరలో పాల్గొన్న సాయినాథ్

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఆదివారం జరిగిన సిలువగుట్ట జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని.. ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను ఆశీర్వదించినందుకువారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎం.విటల్, రామచంద్రయ్య, అంజిరెడ్డి, నర్సింలు, ప్రకాష్,మాణిక్ ప్రభు, వినోద్, నర్సిలు, కాంతయ్య, ఎర్రోళ్ల రవి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శుభకార్యాలకు హాజరైన వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ ప్రముఖ వస్త్ర వ్యాపార వేత్త అశోక్ సారడ కుమారుడి వివాహం సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం ఆదివారం వారి నివాసానికి వెళ్లి వరుడికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, నాగభూషణం, అల్లాడి శంకర్, జైపాల్ పాల్గొన్నారు.

జగ్గారెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అంబులెన్స్ బహుకరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తల్లిదండ్రులు జమయమ్మ, జగ్గారెడ్డి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ్‌కు అంబులె న్స్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆదివారం బహుకరించారు. సంగారెడ్డిలోని భూమయ్య పెట్రోల్ బంక్ వద్ద క్లబ్ అధ్యక్షులు లయన్ జార్జ్ మ్యాథ్యూ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను మరువ లేనివన్నారు. అందులో భాగంగా తమవంతు సాయంగా అంబులెన్స్ అందజేసినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ రాములు గౌడ్, రీజినల్ చైర్మెన్ కరుణాకర్ గౌడ్, జోనల్ చైర్మెన్ వెంకటేశం,ప్రెసిడెంట్ జార్జ్, సెక్రటరీ నాయికోటి రామప్ప, ట్రెజరర్ కృష్ణ, జిల్లా చైర్మన్ విజేందర్ రెడ్డి, హన్మంత్ గౌడ్, సభ్యులు రామ్‌గోపా ల్, వెంకన్న, లాడె మల్లేశం, సునీల్ కుమార్, మానిక్‌రావ్, కిరణ్‌గౌడ్, శ్రీకాంత గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భారత్ తదితరులు పాల్గొన్నారు.



దేశెట్టి చేరికతో బీఆర్ఎస్‌లో నూతన ఉత్తేజం



నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ ఎంపీటీసీ దేశెట్టి పాటిల్ తిరిగి బీఆర్ఎస్‌లో చేరడంతో.. స్థానికంగా పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో నూతన ఉత్తేజం వచ్చింది. న్యాల్కల్ మండలంలోని గుంజెట్టి గ్రామానికి చెందిన దేశెట్టి పాటిల్ తమ సామాజిక వర్గానికి చెందిన వారితో కలిసి బీజేపీ నుంచి శనివారం స్థానిక జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరరు. కాగా మాజీ ఎంపీ బీబీ పాటిల్‌కు సన్నిహితుడైన దేశెట్టి.. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆయనతో కలిసి బీజేపీలో చేరిన విషయం విధితమే. అయితే న్యాల్కల్ మండలంలోని బలమైన సామాజిక వర్గానికి చెందిన దేశెట్టి పాటిల్ నియోజకవర్గంలోనే పలుకుబడి కలిగిన నాయకుడిగా పేరొందారు. వ్యాపారరంగంలో జెకె కన్స్ట్రక్షన్ కంపెనీని స్థాపించి.. రాణించి తనకంటూ ప్రత్యేకత చాటు కున్నారు. అదే స్థాయిలో గత పార్లమెంట్ ఎన్నికల్లో బీబీ పాటిల్‌కు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు కృషి చేశారు. కాగా తమ సామాజిక వర్గం తో పాటు తమ అనుచరుల ఒత్తిడి మేరకు తిరిగి సొంత గూటికి వచ్చారు. దేశెట్టి పాటిల్ చేరికతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ఎంతో లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే కార్యకర్తలకు ధైర్యాన్నిస్తూ ఉత్తేజపరిచారు. ఇప్పటికే న్యాల్కల్ మండలంలో ఫార్మాసిటీ భూముల కేటాయింపునకు వ్యతిరేకంగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు, ధర్నా నిర్వహి ంచి ఫార్మాసిటీ రైతులకు మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దేశెట్టి పాటిల్ తిరిగి పార్టీలోకి రావడం బీఆర్ఎస్‌కు అదనపు బలాన్ని అందించినట్టు అయింది.



పండరిపూరి యాత్రలో చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పండరిపూరిని ఆదివారం సందర్శించారు. నారాయణఖేడ్ నుంచి పండరిపూరి యాత్రకు భారీ ఎత్తున ప్రజలు తరలివెళ్తుంటారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా



నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలు, అభిమానులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేయడమే తమ లక్ష్యమని టీజీఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. రంజోల్‌లోని తయ్యబ్ కళ్యాణ మండపంలో జరిగిన మహమ్మద్ ముఖీమ్ కుమారుల హాఖీకా సెర్మనీలో ఆయన పాల్గొన్నారు. అలాగు జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కళ్యాణమండపంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అయ్యూబ్ సోదరుడి వివాహ వేడుకలో పాల్గొని.. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకుడు కుతుబుద్దీన్, బస్తిత్, సమీర్, సీనియర్ జర్నలిస్టు మహబూబ్, ఎండీ మిన్హాజ్, రఫ్యుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

టీపీటీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేయబోతున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సంగారెడ్డి పట్టణంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమమే తన లక్ష్యమన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరంతరం ఉపాధ్యాయుల వైపు నిలబడి విద్యారంగ సంక్షేమానికి పాటు పడతానన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాలకు బాసటగా నిలిచి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల విద్యా ర్థులందరికీ నాణ్యమైన విద్య అందడానికి కృషి చేస్తానన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయుటతో పాటు ప్రభుత్వ విద్యా సంస లు బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సీపీఎస్ విధానం రద్దుకు కృషి చేసి ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన ఓపీఎస్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి ఉద్యమ నేపథ్యం కలిగిన ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన ఉన్న తనకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు సిహెచ్ రాములు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమ శేఖర్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ యూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, అధ్యక్షులు దుర్గయ్య నాయకులు సంజీవయ్య, విజయభాస్కర్, అశోక్, అరుణశ్రీ, సుమలత, గీతమాలిని నాజర్ పటేల్, మల్లికార్జున్, జగన్నాథ్, రవీందర్, శ్రీనివాస్‌చారిలు మాట్లాడుతూ.. నిజాయితీ నిబద్ధత నిస్వార్థతకు మారుపేరుగా నిలిచి.. గత 36 ఏండ్లుగా నిరంతరం ఉపాధ్యాయ విద్యారంగ శ్రేయస్సు కోసం అలుపెరుగని పోరాటం చేయడమే గాక తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక సామాజిక ఉద్యమాల్లో చురుకైన పాత్రను పోషించిన ఉద్యమాల వీరుడు, పోరాట యోధుడు వై. అశోక్ కుమార్‌ను పెద్దల సభకు పంపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కొందరు స్వార్థపరులు కార్పొరేట్, రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థల యజమానులు ధన బలంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నారని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఎన్నుకుని ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమానికి కృషి చేసే అభ్యర్థి వై.అశోక్ కుమార్‌కి ఉపాధ్యాయులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, ఎస్సీ, ఎస్టి యఎస్, టీజీ జెఎల్‌ఏ, బీటీఎఫ్, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ ఉపాధ్యాయ సంఘాలతో పాటు కేజీబీవీ ఉపాధ్యాయ సంఘాలు మద్దతుతో పోటీ చేస్తున్న వై.అశోక్ కుమార్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉపాధ్యాయ లోకం ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, ఎస్సీ ఎస్టీ యూఎస్, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో యువనేత సాగర్ షేట్కార్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన దేవీసింగ్ టీచర్ వివాహ విందు ఆదివారం జరిగింది. ఈ వేడుకలో యువనేత సాగర్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, భూపాల్, దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

డంపుయార్డ్‌కు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య
- 5 రోజుల నుంచి ఆందోళన చేస్తున్నా కలెక్టర్, జిల్లా అధికారులు స్పందించకపోవడం సరికాదు



నవతెలంగాణ-గుమ్మడిదల

గత ఐదు రోజుల నుంచి నల్లవల్లి పంచాయతీ ప్యారానగర్ డంపు యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్యారానగర్ డంపు యార్డ్‌కు వ్యతిరేకంగా అనేక గ్రామాల ప్రజలు వివిధరూపాల్లో గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్నా.. జిల్లా కలెక్టర్ గానీ, సంబంధిత శాఖ అధికారులు గానీ కనీసం పర్యటన చేయకపోవడం సరికాదన్నారు. 13 గ్రామల ప్రజలు ఆందోళన చెందుతుంటే.. గ్రామాల్లో డంపింగ్ యార్డ్ అవగాహన సభలు ఎందుకు నిర్వహించలేదని, ప్రజలకు వాస్తవాలు ఎందుకు చెప్పడం లేదన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా ఆగ మేఘాల మీద పోలీసు పహారాలో నిర్మాణం చేపట్టడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. చుట్టుపక్క గ్రామాల్లో అన్ని రోడ్లను దిగ్బంధనం చేసి పోలీసు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే పోలీసు అవుట్ పోస్టులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బొంతపల్లి నుంచి మొదలుపెడితే ప్యారానగర్ వరకు డంప్‌యార్డ్‌కు పోయే దారులన్నింటిలో గల, గ్రామాల్లో శాశ్వత చెక్‌పోస్ట్‌లను ఎందుకు ఏర్పాటు చేశారని మండి పడ్డారు. 105 ఎకరాల్లో డంపింగ్ యార్డ్ నిర్మిస్తు న్నప్పుడు కాలుష్యకార అధికారులు ఎక్కడ నిద్రపో తున్నారని ధ్వజమెత్తారు. పీసీబీ అధికారులు ఎలా పరిమిషన్ ఇచ్చారన్నారు. పీసీబీ అధికారులు ఇప్పటికైనా గ్రామా లకు వచ్చి ఉన్న వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అలాగే అటవీ ప్రాంతంలో చిన్నచిన్న పనులు చేస్తేనే పెద్దపెద్ద శిక్షలు, జరిమానాలు వేసే అటవీ శాఖ.. మరి ఏకంగా డంపుయార్డ్ దగ్గరికి రోడ్డును వేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. డంపుయార్డ్ వల్ల వాయుకాలుష్యం ఏర్పడుతుందని, అనేక కిలోమీటర్ల దూరం వాయు కాలుష్యం కావడంతో ప్రజలు అనారోగ్యా లకు గురవుతారాన్నరు. అలాగే భూగర్భ జలాలు కూడా కలుషితమై తాగునీళ్లు, సాగునీరు మొత్తం విషతుల్యం అవు తాయన్నారు. అలాగే పంటలు కూడా పండే పరిస్థితి ఉండదన్నారు. దాంతో ఈ ప్రాంత ప్రజలు, వన్యప్రాణులు జీవరాసులన్నీ అంతరించి పోతాయన్నారు. గుమ్మడిదల, నర్సా పూర్, శివంపేట్ మండలాల్లో చాలా గ్రామాలు కాలుష్యం కోంల్లో చిక్కుకుపోతాయనారు. దాంతో భవిష్యత్ తరాలు కూడా అనారోగ్యం బారిన పడతారని.. పిల్లలు కూడా అనేక రకాల సమస్యలతో జన్మిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేక జరిగే పోరాటంలో సీపీఐ(ఎం) ముందు బాగానే ఉంటుందని, అండదండలు ఇస్తుందన్నారు.

పారానగర్ డంపింగ్‌యార్డ్ రద్దు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పారానగర్ డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి పరిధిలోని పారానగర్‌లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డును రద్దు చేయాలని సీపీఐ సంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నివాసాలకు దూరంగా అన్ని నిబంధనలు పాటిస్తూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్నారు. అలా కాకుండా నివాస ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని గ్రామస్తులు అడ్డుకుంటే 144 సెక్షన్ పెట్టి నిర్బంధాన్ని ప్రయోగించడం అధికారుల చేతకానితనానికి నిదర్శనమన్నారు. డంపుయార్డు నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, బాల్ రెడ్డి, ఎంఏ రెహమాన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి. షఫీ అహ్మద్, ఎం.ఏ ఖాజా, గుమ్మడిదల మండల కార్యదర్శి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కర్నాకర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, పెంటాగౌడ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు.. 29 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిపారు. నాడు విద్య చెప్పిన గురువులు రాజమౌళి, మాలాయ్య, శేఖర్, గోపాల్, వెంకటేశం, నాగేందర్, సూర్యప్రకాష్‌లను శాలువా, పూలమాలలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. చాలా ఏండ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు వారి బాగోగులు ఒకరికొకరు తెలుసుకున్నారు. గురువులను సన్మానించడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు.

కార్మికుల వేతనాలు అడిగితే బెదిరింపులా?

- బెదిరింపులను సహించేది లేదు
- వేతనాలు ఇవ్వకుంటే సమ్మెలోకి వెళ్తాం
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు అడిగితే మున్సిపల్ అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని.. కార్మికులను బెదిరిస్తే సహించేది లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి అన్నారు. మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని స్థానిక ఐబిలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాల్టీలో కాంట్రాక్ట్ కార్మికులు నెల నెలా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని.. వేతనాలు ఇవ్వాలని అడిగితే మున్సిపల్ అధికారులు దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. అధికారులు నెలలకు లక్షలాది రూపాయలు తీసుకుంటారని.. కానీ మున్సిపల్ కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనోపాధి గడుపుతున్నారన్నారు. అలాంటి వారికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే సమ్మెలోకి దిగుతామని ఆయన మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు. గత 6 నెలల కాలంలో మున్సిపల్ అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అందులో మున్సిపల్ అధికారులు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని ఇస్తామని.. యూనిఫామ్, సబ్బులు, కొబ్బరి నూనె, చీపురుపారలు, గంపలు ఐడి కార్డ్స్, ఇతర సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు కల్పించకపోవడం చాలా దారుణమన్నారు. కార్మికులకు పని దగ్గర ప్రమాదం జరిగితే పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నెల నెల వేతనాలు కార్మికులకు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, లక్ష్మణ్, యాదగిరి, శ్రీనివాస్, రాజేష్, వీరమని లక్ష్మీ, షామి, నరసింహ సునీత, మంజుల, అలవేణి తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశం సంగారెడ్డిలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా పటాన్‌చెరుకు చెందిన బెజుగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చీకోటి దయాకర్ (సంగారెడ్డి), కోశాధికారిగా మాసానిపల్లి మల్లికార్జున్ (జోగిపేట), అదనపు ప్రధాన కార్యదర్శిగా పుల్లూరి ప్రకాష్ (సంగారెడ్డి) ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథిగా మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ హాజరై మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ వ్యవహరించారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్, తాజా మాజీ అధ్యక్షులు మునిగల మానిక్ ప్రభు, పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, కార్యదర్శి నామ భాస్కర్ పాల్గొన్నారు.





ఉర్సు జాతరకు పోటెత్తిన జనం

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు జాతరలో భాగంగా సందర్శకులు ఆదివారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ నుంచి జనం తరలివచ్చారు. ముందుగా దర్గాలో కొబ్బరికాయలు కొట్టి ప్రార్థనలు చేశారు. కాగా జాతరలో భాగంగా జరిగిన పశువుల సంత అందరినీ ఎంతో ఆకట్టుకున్నది. వివిధ రాష్ట్రాల నుంచి పశువుల అంగడికి లక్షల విలువైన ఎడ్లు వచ్చాయి. రైతులు పశుపోషకులు తరలివచ్చి వీక్షించారు.

నవతెలంగాణ
మెదక్
సోమవారం | 10 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

గ్రామ పరిశుభ్రతే లక్ష్యం

- నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో 308వ వారం స్వచ్ఛభారత్



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామ పరిశుభ్రత లక్ష్యంగా నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతుంది. ఆదివారం కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో 308వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కస్తూరిబా బాలికల విద్యాలయం దగ్గర చేపట్టారు. నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం 308వ వారానికి చేరుకుంది. స్వచ్ఛభారత్ కార్యక్రమంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలపై ప్రజలకు అవగాహన తీసుకురావడం, గ్రామ పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడక నిషేధం లాంటి అనేక కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నేచర్ ఐకాన్ యువత చేపడుతున్న కార్యక్రమాలు మండలంతో పాటు జిల్లాలోని ఆదర్శంగా నిలుస్తున్నాయి. కస్తూర్బా బాలికల విద్యాలయం వద్ద చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలన్ని శుభ్రం చేసి చెట్లకు పాదులు తీశారు.

అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన మినీ లారీ

నవతెలంగాణ-నార్సింగి



మినీ లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన సంఘటన మండల పరిధిలోని వడ్డెర కాలనీ వద్ద జాతీయ రహదారి 44 పై ఆదివారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట నుంచి రామాయంపేటకు ఇసుక లోడుతో వెళుతున్న మినీ లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టగా లారీ ముందు చక్రాలు ఊడిపోయి డివైడర్‌పై నిలిచి పోయింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో లారీని పక్కకు తీసి వాహనాల రాకపోకలను సరి చేసారు.

బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

రోడ్డు ప్రమాదంలో వెన్ను ముక పూర్తిగా దెబ్బతినడంతో మంచానికే పరిమితమైన తొగిట కృష్ణను మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పరామర్శిం చారు. ఆదివారం మండల పరి ధిలోని బూరుగుపల్లి గ్రామాని కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తొగిట బాలరాజ్ అన్న కుమారుడు చాకలి కృష్ణ నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో వెన్నుముక పూర్తిగా దెబ్బ తినడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయంమ తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట మెదక్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చాకలి బాలరాజ్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని జేడీ చెరువు తాండకు చెందిన మలావత్ కళ్యాణ్‌కు రూ.9000లు, మలావత్ బుజ్జికి రూ.11500లు, రామావత్ అంబికి రూ.14500లు, అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, రామావత్ రాజ్య, మలావత్ ధనరాజ్, మలావత్ రాజు, రామావత్ రతన్ సింగ్, మలవత్ బాల్య, కాట్రోత్ మోహన్, మలావత్ లోక్య రమావత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రికవరీ చేసిన ఫోన్లు బాధితులకు అందజేత



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని పరిసర ప్రాంతాల్లో పోగొట్టుకున్న 5 సెల్ ఫోన్‌లను రికవరీ చేసి, బాధితులకు అందించినట్లు సీఐ రంగకృష్ణ తెలిపారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను రికవరీ చేయుటకు సీఈఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రికవరీ చేశారు. ఫోన్‌ల రికవరీలో చురుకైన ప్రతిభను ప్రదర్శించిన కానిస్టేబుల్‌లు దుర్గేష్, రాజు, కృష్ణలను సిఐ రంగకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.శివానందం, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-శివ్వంపేట



మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల శివారులో చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా కంది మండలం చిద్రుప్ప గ్రామానికి చెందిన మడుముల నర్సిములు (40) కుటుంబ విషయంలో గొడవలు జరుగుతున్నాయని, సంసార విషయంలో భార్య భర్తలు గొడవపడేవారన్నారు. గొడవల కారణంగా గత 8 నెలల నుంచి నర్సిములు భార్య పుట్టింటికి వెళ్ళిపోయిందని తెలిపారు. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్న నర్సిములు మనోవేదనకు గురయ్యాడని తెలిపారు. తాను బ్రతికినంతలో సుఖం లేదని జీవితంపై విరక్తి చెంది నర్సిములు చిన్నగొట్టిముక్కుల శివారులో బాయన్న చెరువు సమీపంలో చెట్టుకు ఊరేసుకుని బలన్మరణానికి పాల్పడినట్లు తెలిపారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు మృతుని వివరాలు తెలుకుని, దర్యాప్తు చేస్తున్నారు. మృతుని భార్య అందుబాటులో లేని కారణంగా సోమవారం కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తామని ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

మానసిక పరిస్థితి సరిగా లేక అనారోగ్యంతో మహిళ మృతి

నవతెలంగాణ-పాపన్నపేట



మానసిక పరిస్థితి సరిగా లేక అనారోగ్యంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు నల్గొండ అడవి దేవునిపల్లికి చెందిన లక్ష్మీకోటేశ్వరీ (74) తన భర్త మానసిక పరిస్థితి సరిగా లేక తీర్థ యాత్రలకు తిరుగుతూ ఉంటుండేది. గత పదిహేను రోజుల క్రితం మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల ఆలయం వద్దకు వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి సమయంలో అలయ సమీపంలో మృతి చెందింది. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. లక్ష్మీకోటేశ్వరీగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కొడుకు త్రివిక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

క్రీడలు ఆడడం ద్వారా శరీర దృఢత్వం

- ముగిసిన సీఎం క్రికెట్ కప్ టోర్నమెంట్
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి అవుల రాజిరెడ్డి
- మొదటి విజేతగా సంగారెడ్డి ఎంసీ అకాడమీ టీం
- రెండవ విజేతగా సర్కిల్ లెవెల్ నర్సాపూర్ టీం



నవతెలంగాణ-నర్సాపూర్

క్రీడలు ఆడడం ద్వారా శరీర ధృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యవంతులుగా ఉంటారని. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డిలు అన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత నెల 26 నుం కొనసాగుతున్న ఉమ్మడి మెదక్ జిల్లా సీఎం క్రికెట్ కప్ టోర్నమెంట్ పోటీల్లో ఆదివారం ముగిశాయి. అయితే సంగారెడ్డి ఎంసీ అకాడమీ క్రికెట్ టీం, నర్సాపూర్ సర్కిల్ లెవెల్ జట్ల మధ్య హెూరాహెూరీగా జరిగిన పోటీలలో నర్సాపూర్ సర్కిల్ లెవెల్ టీంపై సంగారెడ్డి ఎంసీ అకాడమీ టీం ఘనవిజయం సాధించింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్లో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమేనని ఓటమి చెందినవారు బాధపడకుండా విజయం కోసం ప్రయత్నించాలన్నారు. టోర్నమెంట్‌ను నిర్వహించిన నిర్వాహకులు రిజ్వాన్‌ను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, నరేందర్ రెడ్డి, రిజ్వాన్, రషీద్, ఇలియాస్, లలిత నర్సింగ్ నాయక్, నవీన్ గుప్తా, సాగర్, మణిదీప్, శ్రీనివాసరావు, హకీమ్ రియాజ్, సురేష్ నాయక్, దొంతి రవి, సుధీర్ గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కన్వర్షన్ బస్సుయాత్రను విజయవంతం చేయాలి

- మెదక్ జిల్లా కన్వీనర్ సంగు దుర్గేష్

నవతెలంగాణ-మనోహరాబాద్





విద్యుత్ కన్వర్షన్ బస్సు యాత్రను జిల్లాలోని ఆర్టిజన్ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా కన్వీనర్ సంగు దుర్గేష్, టీవీ ఏసి జేఏసీ జిల్లా చైర్మన్ బి ఎస్ స్వామిలు పిలుపునిచ్చారు. ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలని డిమాండ్‌తో టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్ రావు, కన్వీనర్ వజీర్‌ల ఆధ్వర్యంలో ఈ బస్సు యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు విడతల వారిగా ఎన్నో ఉద్యమాలు చేశామని, అయినా రాష్ట్ర ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. తమ డిమాండ్ల సాధన కోసమే ఈ బస్సు యాత్రను చేపట్టినట్టు తెలిపారు. ఒకే సంస్థలో ఒకే రూల్స్ అమలు చేయాలని. ఆర్టిజన్ అందర్నీ కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11న ఉమ్మడి మెదక్ జిల్లాలోకి బస్సు యాత్ర చేరుకుంటుందని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాని విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్వర్షన్ సాధించే దిశగా సభను విజయవంతం చేయాలని కోరారు.

హెూమ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ సేవలు గొప్పవి



నవతెలంగాణ-శివ్వంపేట

మహిళల ఆర్థిక సాధికారత కోసం గ్రామాలలో హెూమ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ అందిస్తున్న కృషి ఎంతో గొప్పదని జోసెఫ్ ఫాదర్ అన్నారు. విద్యా, వైద్యం, మహిళల స్వావలంబనే లక్ష్యంగా హెూమ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ సంస్థ 9 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలోని బేతని సంరక్షణాలయంలో ప్రాణంతక వ్యాధి బారిన పడిన బాధితులకు జూట్ బ్యాగ్ మేకింగ్, ఉచిత టైలరింగ్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో హెూమ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ సంస్థ 7 వేల మంది విద్యార్థులను చదివిస్తోందని, మహిళలు ఆర్థిక అభివృద్ధి అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా మహిళలు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఆయన తెలిపారు. దాతల సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ రాబిన్, కర్మెన్, వీరబాబు, విన్సెంట్, హెూమ్ ఫర్ లైఫ్ ఫౌండర్ డాక్టర్ హిమజ, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

నేటి జీవనశైలిలో యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- యోగాతో మానసిక, శారీరక సమస్యలు దూరం
- ప్రముఖ యోగా నిపుణులు జూకంటి నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

నేటి మానవాళి జీవనశైలిలో యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, యోగా నిపుణులు జూకంటి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ధన మూలం ఇదం జగత్ అనేకంటే ఆరోగ్య మూలం ఇదం జగత్ అనేది అక్షర సత్యం, ఆధునిక యుగం లో మానవుడు తన దైనందిన కార్యకలాపాలతో శరీరాన్ని దేహాన్ని నిర్లక్ష్యం చేస్తూ, అనారోగ్యాల పాలవుతున్నారు. ఒత్తిడి,కుటుంబ బాధ్యతలు,ఆర్థిక సమస్యలతో మానవుని ఆరోగ్యంపై తీవ్ర ప్రభావము చూపిస్తున్నాయి. వీటన్నిటికీ కారణం శారీరక మానసికంగా సాధనలు లేకపోవడమేనని యోగా నిపుణులు పేర్కొంటున్నారు. శరీర వ్యాయామాలు, నడక, యోగా, ధ్యానము, శరీరానికి సంబంధించిన సాధనాలు అత్యంత అవసరమన్నారు. ప్రస్తుత పరిస్థితులలో యోగా సాధన ఒకటే ఆరోగ్య సమస్యలకు పరిష్కార మని పేర్కొన్నారు. దైనందిన కార్యక లాపాలలో తప్పనిసరిగా భాగం అవ్వాలని, శరీరానికి యోగ మనసుకు ధ్యానం తప్పనిసరని నిపుణులు తెలుపుతున్నారు.

గూడూరులో నవీన్ గుప్త ఆర్థికసాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన నీరుడి రవి ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం పార్టీ వర్గాల ద్వారా తెలుసు కున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమా మిడి నవీన్ గుప్త రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు ఉషగోని శంకర్ గౌడ్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ నీరుడి రవి అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, ఆయన కుటుంబానికి మరింతగా అండగా ఉంటామన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహకారం అందించిన నవీన్ గుప్తకు గూడూరు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఉషగోని శంకర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్యాగరి పెద్ద నర్సిములు, చిన్న నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ వార్షికోత్సవాల్లో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



శ్రీ సిద్ధి రామేశ్వర స్వామి వారి దేవాలయ నవమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వాడి గ్రామంలో శ్రీ సిద్ధిరామేశ్వర తొమ్మిదవ వార్షికోత్సవంలో పాల్గొన గా గ్రామ నాయకులు ఆహ్వానించి, ఆలయ ప్రాంగణంలో వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే లకు వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి గ్రామస్తులు వారిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదవనంద స్వామి భక్తులను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, నర్సింలు, రాజు, బిక్షపతి, మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు,తాజా మాజీ సర్పంచులు యామిరెడ్డి, మహిపాల్ రెడ్డి, నాయకులు శ్రీను నాయక్,సాయ గౌడ్, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన నిత్యకు ప్రశంశలు

నవతెలంగాణ-నార్సింగి



నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్.ఎమ్.ఎమ్.ఎస్) కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం. ఈ పథకంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్‌ను అందిస్తారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉపకారం చేయడం, ప్రతిభా వంతులైన విద్యార్థులకు సెకండరీ దశలో చదువును ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు ప్రతి ఏడాది రూ.12 వేలు ఆర్థిక సహాయం అందజేస్తారు. మధ్యలో చదువును మానకోకుండా ప్రోత్సహించడానికి, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షను నిర్వహించి ఎన్నుకుని 12వ తరగతి వరకు స్కాలర్షిప్‌ను అందజేస్తారు. మండల పరిధి గ్రామమైన శేరిపల్లి జేడ్పీ పాఠశాలలో 8వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసిస్తున్న చెప్యాల శ్రీనిత్య ఈ సంవత్సరం ఈ స్కాలర్షిప్‌కు ఎంపిక య్యింది. జిల్లా నుంచి 12 మంది ఎంపికవగా అందులో మండలం నుంచి శ్రీనిత్య ఎంపికవ్వడం పట్ల శ్రీనిత్య, అందుకు శిక్షణ అందించిన పాఠశాల గణిత ఉపాధ్యాయుడు జగన్నాథంకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

బాధిత కుటుంబాలను తప్పకుండ ఆదుకుంటాం

- పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్రాంరెడ్డి

నవతెలంగాణ-శివ్వంపేట

ఆపదలో ఉన్న ప్రతి బాధిత కుటుంబాలను తప్పకుండ ఆదుకుంటామని పీఏసీఎస్ చైర్మెన్, కొంతాన్ పల్లి చింతల వెంకట్రాంరెడ్డి అన్నారు. మండలంలోని దంతాన్ పల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కన్నారం లక్ష్మీ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల లక్ష్మారెడ్డి ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ దంతాన్ పల్లిలో కన్నారం లక్ష్మీ మరణించడం విచారకరమని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. దంతాన్ పల్లిలో బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న దాత, చైర్మన్ వెంకట్రాంరెడ్డికి గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు గొల్ల లింగం యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకట్, రాములు, గొల్ల దుర్గయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నార్సింగి: మండల పరిధిలోని జప్తి శివునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులైన దొబ్బల నరహరి, చింత మౌనిక ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందారు. వారికి మంజూరైన చెక్కులను ఆదివారం లబ్దిదారులకు అందజేశారు. అనంతరం చాంద్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, పేదలు, బాధితులకు ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. చెక్కులను మంజూరు చేసిన సీఎంకు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు, మంజూరుకు కృషి చేసిన పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, కాంగ్రెస్ నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రామదాసు, మాజీ ఉప సర్పంచ్ రుక్కుద్దీన్, ఎమ్.ఎస్.ఎస్.ఓ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చందూ యాదవ్, నాగరాజు యాదవ్, రమేష్, రాములు, గణేష్, సాయిలు, బాలు నాయక్, రాజశేఖర్, రాజయ్య నర్సింహులు, సతీష్, అంజయ్య పాల్గొన్నారు.

పార్వతి సిద్ధిరామేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



శ్రీ శ్రీ శ్రీ పార్వతి సిద్ధి రామేశ్వర స్వామి దేవాలయ నవమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఆదివారం మండల పరిది లోని వాడి గ్రామంలో ఎమ్మెల్యేను ఆహ్వానించి, ఆలయ ప్రాంగణంలో వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు వేద పండితులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలు, వాడి గ్రామ ప్రజలు అందరూ పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరారు. అనంతరం మాధవానంద స్వామి , ఎమ్మెల్యేను గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈర్ల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, పిట్ల రాములు, డాక్టర్ రాములు, వాడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, కిషన్ రెడ్డి, రాజు, సాయి రెడ్డి, దుబ్బాక రాజయ్య బి.పోచయ్య, ఆయా గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట

సోమవారం | 10 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-గజ్వేల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) సిద్దిపేట జిల్లా 6వ జిల్లా మహాసభలు 2025 ఫిబ్రవరి 21, 22 సిద్దిపేట పట్టణంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ..జిల్లాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతి పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్‌ఎఫ్‌ఐ సంఘం స్కాలర్‌షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్ అధిక ఫీజులు అరికట్టాలని ప్రభుత్వం విద్యా వ్యవస్థను పరిరక్షించాలని, నాణ్యమైన విద్యను అందించాలని ఎస్‌ఎఫ్‌ఐ అనేక పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ మహాసభల్లో విద్యావంతులు, మేధావులు, విద్యార్థి ప్రతినిధులతో సమస్యలపై చర్చలు జరిపి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కలసి ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అభికృష్ణ, వంశీ, అరుణ్ కుమార్, దాసరి వికాస్ పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నవతెలంగాణ-కొమురవెల్లి: కొమురవెల్లి మల్లికార్జున స్వామిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు మండపంలో ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ అధికారులు ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



చిన్న వయసులో వంశీకృష్ణను కోల్పోవడం బాధాకరం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన వంశీకృష్ణను కోల్పోవడం బాధాకరం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటరూరల్ మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలయ్య కుమారుడు వంశీకృష్ణ మృతి చెందగా వారి కుటుంబాన్ని హరీష్ రావు పరామర్శించారు. పిన్న వయస్సు గల పుత్రున్ని కోల్పోవడం బాధాకరం అన్నారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం గా ఉండాలని మనో ధైర్యాన్ని ఇచ్చారు. వీరి వెంట మాజీ సుడా చైర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, రామచంద్ర రావు, వివిధ గ్రామ సర్పంచ్‌లు, నాయకులు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి లక్ష్మీ ఫౌండేషన్ ఆర్థిక చేయుత

- లక్ష్మీ ఫౌండేషన్ చైర్మెన్, 3వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 4వ వార్డుకు చెందిన నర్సి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మెన్, 3వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. ఆయన ఆత్మ శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు డాకని బిక్షపతి, 4వ వార్డు అధ్యక్షులు ఎక్కల దేవి కనకరాజు యాదవ్, 3వ వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, గజ్వేల్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నా..

- బడ్జెట్ ప్రయివేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల సంఘం బలపర్చిన అభ్యర్థిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిలో ఉంటున్నట్లు, ఈనెల 10న నామినేషన్ వేస్తున్నట్లు బడ్జెట్ ప్రవేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ ప్రవేటు పాఠశాలల సంఘం నాయకులు రవీందర్ రెడ్డి, హరిప్రసాద్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్మములలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో ఏడో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమొంటలతో ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వం ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



బాయ్స్ రెసిడెన్షియల్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో మెదక్ రోడ్‌లో గల మహాత్మా జ్యోతిభా పూలే బీసీ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కాలేజ్ ను జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంటగది, స్టోర్ రూం, ప్రిన్సిపల్ గదులను పరిశీంచారు. వంటగదిలో పరిశుభ్రతను పరిశీలించి వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పెరిగిన డైట్ ఛార్జీల మేరకు నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన వేడి వేడి ఆహారం అందించాలని, మెనూ చార్ట్‌ను ప్రదర్శిం చాలని, సరకుల ఎక్స్‌పైరీ డేట్ చార్ట్‌ను మైంటైన్ చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం 10 వ తరగతి గదిలో నైట్ స్టడీ హావర్‌లో ఉన్న 10వ తరగతి విద్యార్థుల గణిత శాస్త్ర పరిజ్ఞానంను పరిశీలించి కాసేపు గణితశాస్త్రం సమస్యలను సులభంగా పరిష్కరించడంలో మెలకువలను నేర్పారు. అన్ని సబ్జెక్ట్ లపై పట్టు సాధించాలని, తెలుగు తో పాటు, ఇంగ్లిష్, హిందీ భాషలను తరగతి గదులలో రెగ్యులర్ గా మాట్లాడుతూ భాషా నైపు ణ్యం పెంచుకోవాలని, పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, 10/10 జీపీ సాధించాలని విద్యా ర్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల డా ర్మెంటరీలలో తిరిగి విద్యార్థులు పడుకోవ డానికి గల వసతులను గమనించారు. గురుకుల విద్యాలయంలో ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ నాగలతకు సూచించారు.



దేవులపల్లి రమేశ్‌కు ప్రశంసలు


తెలంగాణ సాహిత్య అకాడమీ
తెలుగు భాషా చైతన్య సమితి
ప్రశంసాపత్రం
దేవులపల్లి రమేష్ గారు
ఎంజేపీ గురుకుల అతిథి ఉపాధ్యాయుడు , సిద్దిపేట, నంగునూర్
మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి (1925-2025) సందర్భంగా నిర్వహించిన "దాశరథి సాహిత్య సమాలోచన - 13" లో భాగంగా, "దాశరథి జీవితం, సాహిత్యం - మనోవైజ్ఞానిక విశ్లేషణ" అనే అంశంపై డాక్టర్ సి.వి.రెందర్ గారు చేసిన ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందిస్తూ అందించిన ప్రశంసాపత్రం.
తేది: 08.02.2025

నవతెలంగాణ-నంగునూరు

"దాశరథి సాహిత్య సమాలోచన"13లో భాగంగా దాశరథి జీవి తం-సాహిత్యం, మనో విజ్ఞానిక, విశ్లేషణ అనే అంశంపై డాక్టర్ సి.వీ రేందర్ చేసిన ఉపన్యా సంలో పాల్గొన్న ఎంజేపీ గురుకుల పాఠశాల, తెలుగు అతిధి ఉపాధ్యాయుడు దేవుల పల్లి రమే శ్ ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు పి.బడే సాబ్, డా.ఎడ్ల కల్లేష్ అభినందిస్తూ అంతర్జాలం ద్వారా పంపిన ప్రశంస పత్రాన్ని కవి,రచయిత, దేవులపల్లి రమేష్ అందుకున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు (1925-2025) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు, సాహిత్య మేధావులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మద్దూరు : బీసీ కులగణను ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చిత్రపటాలకు యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చేట్కూరి కమలాకర్ యాదవ్, ఆధ్వర్యం లో ఆదివారం దూల్మిట్ట మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. 42శాతం బీసీ నాయకులకు స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున బి.ఫార్మ్ ఇస్తామని చెప్పడం స్వాగతించే విషయమే అయినా దాన్ని చట్టబద్ధం చేసినప్పుడే బీసి వర్గాల కు మేలు జరుగుతుందని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగా రాకేష్ కృష్ణన్, ఏవైసీ ప్రెసిడెంట్ కర్క సంతోష్, దూల్మిట్ట ,చేర్యాల, మద్దూరు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ సుమన్ నాయక్, భూమని బాలరాజు, బియ్యా మహేష్, మరబోయిన ప్రకాష్ యాదవ్, మండల కమిటీ, గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి కరాటే పోటీల నిర్వహణ

- జపాన్ కరాటే అసోసియేషన్ సిద్దిపేట జిల్లా చీఫ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోటీలు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాల సహకారంతో జపాన్ కరెక్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సిద్దిపేట జిల్లా చీఫ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం బెల్ట్ గ్రీటింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి కరాటే పోటీలకు సుమారుగా 100 మంది విద్యార్థులు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షకు హాజరయ్యారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థుల కు సర్టిఫికెట్, బెల్ట్‌లు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగదేవపూర్ స్థానిక ఎస్సై చంద్రమోహన్, తెలంగాణ చీఫ్ రాపూర్ సుదర్శన్ హాజరై మాట్లాడుతూ.. కరాటే మనిషి నిత్య జీవితంలో ఎంతో అవసరం అన్నారు. కరాటే నేర్చుకున్న వారికి తన శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలిపారు. కరాటే వల్ల మనిషి శరీరంలోని ధైర్యంతో పాటు శరీర ఆకృతి కూడా మారుతుందని తెలిపారు. విద్యార్థుల నిత్యా జీవితంలో బాలికలకు చాలా అవసరమని తెలిపారు. విద్యార్థుల కరాటే విన్యాసాలను పేరెంట్స్ ను మరియు అతిథులను ఎంతగానో ఆశ్చర్యపరిచాయి. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ నర్సింహ చారి, జోనల్ చీఫ్ భాగ్యరాజు,అక్షర పాఠశాల కరెస్పాండెంట్ రామస్వామి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ చారి, మాస్టర్స్ పవన్ కళ్యాణ్, ఆకాంక్ష, ప్రవళిక, ప్రవీణ్ ,ఎల్లేష్, భరత్ విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా ఉద్యమ నేతను గెలిపిద్దాం

నవతెలంగాణ-గజ్వేల్: కరీంనగర్, నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై.అశోక్ కుమార్‌ని గెలిపించాలని టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జల్లల శ్రీనివాస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాలో భాగంగా గజ్వేల్‌లోని లక్ష్మీప్రసన్న, సిరి, ఎలైట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అశోక్ కుమార్ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసీలో ప్రముఖ పాత్ర వహించారని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని డీఎస్సీల్లో జరిగినటువంటి పొరపాట్లను సరి చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించారని ఆయన చెప్పారు. విద్యా పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అటువంటి వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకుంటే విద్యారంగానికి చాలా మేలు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులు వ్యాపార రంగం నుంచి కార్పొరేట్ విద్యారంగం నుంచి వచ్చిన వారి వల్ల విద్యారంగానికి ఎలాంటి మేలు జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సత్యనారాయణ, రామచంద్రం, టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు రామచంద్రం, రాజులు పంబాల ఎల్లయ్య ఎన్ శంకర్ జోన్ పరిధిలోని మండలాల అధ్యక్షులు నాగరాజు, గోవర్ధన్ రెడ్డి, పర్వతం నరసయ్య, అక్కారం సత్తయ్య ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, పాల్గొన్నారు.



ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంఘం ఆవిర్భావ దినోత్సవా న్ని గజ్వేల్ పీఆర్టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంటేరు సత్యనారాయణ రెడ్డి, తిగుళ్ల లింగం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పీఆర్టీయూ సంఘ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి హాజరైన ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షు లు ఏ సత్యనారాయణ రెడ్డి, పత్రికా సంపాదక వర్గం మాజీ సభ్యులు ఊడెం జైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు పి రామ కృష్ణారెడ్డి మాట్లా డుతూ..కీర్తిశేషులు సామల యాదగిరి 1971 లో స్థాపించిన పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ జీవన ప్రమాణాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించిందని, ఉపాధ్యాయులకు పెన్షన్, 010 ద్వారా వేతనాలు, అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెం ట్స్, మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం, ఉపాధ్యాయినులకు ప్రసూతి సెలవులు, ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్, ప్రాథమిక పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను సృష్టించి ఉపాధ్యాయుల కు పదోన్నతులు కల్పించిందని తెలియజేశారు. ఇప్పుడు ఉన్నటువంటి ప్రధానమైన సీపీఎస్ సమస్యను కూడా పరిష్కరించడానికి సంఘం కృషి చేస్తుందని తెలియజేశారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో సంఘ అధికారిక అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జానకిరామ్ రెడ్డి, ఎండి బషీరుద్దీన్ ,కె. నరసింహారెడ్డి, పుల్లూరి శివశంకర్, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన బచ్చన్న నర్సయ్య (78) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం యాదవ్, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మాజీ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్‌లు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దామరకుంట మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, నాయకులు పత్తి బాబుయాదవ్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, లింగ యాదగిరి, లక్ష్మణ్, జె.రాజు, జె.మల్లేష్, టి.సత్తయ్య, తదితరులున్నారు.



కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

నవతెలంగాణ-తొగుట

కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని వెంకటరా వుపేట మాజీ ఎంపీటీసీ కంకణాల నరసింహులు, చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. ఆది వారం దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం 27 ఏండ్ల తర్వాత ఏర్పడిన సందర్భంగా గంధమాల గ్రామంలో మదన దుర్గ మ్మకు మొక్కులు చెల్లించారు. అనంతరం వారు మాట్లా డుతూ తెలంగాణ లో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ జండా ఎగరవే యడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల తో 14 నెలలు గడుస్తున్న ఆరు పథ కాలను అమలు చేయలేక పోయిం దని ఆరోపించారు.



ఘనంగా పీఆర్టీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిద్ధిపేట

పీఆర్టీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీఆర్టీయూ పతాకావిష్కరణను జిల్లా అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మలు మాట్లాడుతూ.. 1971లో సామల యాదగిరి స్థాపించిన పీఆర్టీయూ సంఘం, సాధారణ ఉపాధ్యాయునికి ఎన్నో సౌకర్యాలను సమకూర్చి, విద్యారంగ పరిరక్షణ కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల జరుగుతున్నాయని, కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వంగ మహేందర్ రెడ్డిని గెలిపించుకుందామన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘంలో కొన్ని దశాబ్దాల పాటు విశేషమైన సేవలు అందించి, ఇటీవలే రిటైర్ అయిన సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర భాస్కర్ రెడ్డి, పాతూరు సుజాత, నీలం శ్రీనివాస్, ఆస లక్ష్మణ్, అనిల్ కుమార్, పాతూరి రమాదేవి, ఎల్లంకి అనిత, సిహెచ్ అనిల్ కుమార్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

కూలీల కష్టం కూలీలకే తెలుసు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తుండగా ఇద్దరు కూలీలు మట్టి దిబ్బల కూలి మరణించిన విషయం అందరికీ తెలిసిందే.. పేద కుటుంబానికి చెందిన కందారపు సరోజన, అన్నాజీ మమత కుటుంబాలకు గౌరవెల్లి గ్రామాని కి చెందిన ఉపాధి హామీ కూలీలంతా కలిసి రూ.5వేలు వసూలు చేసి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామికి అందించారు. ఇట్టి సొమ్మును ఆదివారం మృతురాలు అన్నాజీ మమత భర్త యోగికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ఒక కూలి ఎంత కష్ట పడుతుందో తోటి కూలీలకు మాత్రమే అర్థమవుతుందని, వారి కష్టాన్ని అర్థం చేసుకొని గ్రామం నుంచి ఈ సాయం అందించడం నాకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండల అధ్యక్షుడు చుంచు పరంధాములు, ఉపాధి హామీ వర్కర్ గొల్లపల్లి శ్రీనివాస్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ జెరిపోతుల అంజయ్య, పాంద్రాల మోహన్, పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-కొండపాక

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరు పల్లిలో 2010- 2011 సంవత్సరం విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు గత స్మృతులను స్మరించుకుంటూ ఆనందంతో గడిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలనే ఆలోచనలో ఉపాధ్యాయులు చెప్పిన విద్యను మరువకుండా అనుక్షణం జ్ఞాపకం ఉంచుకుంటూ 15 ఏండ్ల తర్వాత అందరూ ఒకచోట కలుసుకున్నారు. అలనాటి పాఠశాలలో అనువణువును పరీక్షిస్తూ అలనాటి తీపి చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వివిధ ఆటపాటలతో అలలురించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ జనార్ధన చారి సత్యనారాయణ రెడ్డి చంద్రభాను తిరుపతిరెడ్డి మల్లయ్య వీరేశం సుభాష్ చంద్ర జ్యోతి వీరమని ఉపాధ్యాయులను హృదయపూర్వక అభిమానాలతో సత్కరించారు. విద్యార్థులు సుధాకర్ కరుణాకర్ భార్గవి మౌనిక సాహిత్య తదితర విద్యార్థులు దాదాపుగా వందమంది హాజరై ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాలను వారి యొక్క మధురమైన జ్ఞాపకాలను పంచుకోవడం జరిగింది.

పద్మశాలి సమాజం అధ్యక్షులుగా బడుగు రాజు



నవతెలంగాణ-దుబ్బాక

పద్మశాలి సమాజం నూతన అధ్యక్షులుగా బడుగు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దుబ్బాక మున్సిపల్ పరిధి లచ్చపేట లోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని (2025-26) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం గౌరవాధ్యక్షులు బల్ల గణేశం తెలిపారు. ఉపాధ్యక్షులుగా కారంపూరి మోహన్, కార్యదర్శిగా కూరపాటి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా కొండ సతీష్‌లు ఏకగ్రీవం అయ్యారన్నారు. కోశాధికారి పదవికి ముగ్గురు పోటీ పడడంతో ఎన్నికలు నిర్వహించగా..చెలిమెల్ల రాజేశం గెలుపొందారని వివరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అంతకుముందు 10,11 వార్డుల మాజీ కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పద్మశాలి కుల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్



నవతెలంగాణ-గజ్వేల్

పథకాల పేరుట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని గజ్వేల్ ప్రజ్ఞా పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు కళ్యాణ్కర్ స్రవంతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో అరగంటలోనే లైన్ మూసివేసామని ప్రకటన జారీ చేయడం సిగ్గుచేటు అన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా ఊరుకు ఒకరికి ఇచ్చి కాంగ్రెస్ ప్రభు త్వం చేతులు ఎత్తేసినారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని చెప్పారు. మున్సిప ల్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ విజయం సాధిస్తుం దన్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పార్టీ తిరిగి ఆధిపత్యం నిలబెట్టుకుం టుందని చెప్పారు. హరీశ్‌రావు నాయకత్వంలో జడ్పీటీ సీ, ఎంపీటీసీలు భారీ సంఖ్యలో గెలు పొంది అన్ని మండల పరిషత్‌లను స్థానాలను దక్కించుకుం టున్నారు.

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతాం

- బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతామని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలా ధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఆయన మర్కుక్‌లో మాట్లాడుతూ..అమలు కానీ హామీల కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం సంవత్సర ప్రజలకు తెలిసిందన్నారు. నిరుద్యోగ సమస్య కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలను అమలు తదితర సమస్యపై ప్రజలల్లోకి తీసుకెళ్తామన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రంలో ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేసే పార్టీగా బీఆర్ఎస్‌కి మంచి గుర్తింపు కార్యకర్తలు తీసుకరావా లన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం మరింత ఆదరణ పెరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధికంగా గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామన్నారు.

ఫంక్షన్ల డబ్బులను పేద విద్యార్థులకు ఖర్చు చేయాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట : ఫంక్షన్‌లకు వచ్చే డబ్బులను పేద విద్యార్థులకు ఖర్చు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు యాదవ సంఘం సభ్యులకు సూచించారు. పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేసీఆర్ ఉన్నప్పుడు యదవుల గొప్పతనం అసెంబ్లీలో చెప్పినాడని, యాదవులకు ఎన్నో ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని, గొర్రె పిల్లలు ఇవ్వకుండా డీడీలు కూడా వాపస్ ఇచ్చారని మండి పడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, దొంగ సర్వే చేసి బీసీ సంఖ్యలను తగ్గించారని ఆరోపించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇవ్వాలని, ఏ ఒక్క కులానికి అన్యాయం చేయవద్దని, 42 శాతం రిజర్వేషన్ తెచ్చిన తర్వాత నే ఎన్నికలు పెట్టాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చినారని, బీసీలకు మంత్రి వర్గంలో 42 శాతం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

- వర్గీకరణకు వ్యతిరేకంగా మాల, ఉపకులాల రౌండ్ టేబుల్ సమావేశం.
- మాల, మాల ఉపకులాల జేఏసీ

నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో 341 ఆర్టికల్ ప్రకారం షెడ్యూల్ కులాలు ఐక్యంగా ఉండాలి తప్ప విడదీయరాదని వివరించడం జరిగిందని అది జరిగిన పార్లమెంటరీ విధానంలో జరగాలి తప్ప సుప్రీంకోర్టు తీర్పుతో కాదని మాల, మాల ఉప కులాల జేఏసీ నాయకులు గాలేంక నర్సింలు, చిప్పల యాదగిరి, కొడకండ్ల నర్సింలు,బైరం శివకుమార్ అన్నారు. ఆదివారం గజ్వేల్ అంబేద్కర్ భవనంలో వర్గీకరణకు వ్యతిరేకంగా న్యాయపోరాటం కొరకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ,ప్రభుత్వం రాజకీయాల లబ్ధి కోసము ఎస్సీలను విభజించు పాలించు అనే విధానాన్ని అమలు ఇలాంటి చర్యలు విరమించుకోవాలని లేనిపక్షంలో మాలల సత్తా ఏందో నిరూపిస్తామని హెచ్చరించారు. ఈనెల 14న జరగబోయే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని గజ్వేల్ నియోజకవర్గ స్థాయిలో మాలలంతా నిరసన కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు దేవేందర్, ప్రజ్ఞాపూర్ మాల కుల సంఘం అధ్యక్షులు పరశురాములు, సురేశ్, రాయవరం ఎల్లం, ఉన్న బాలయ్య,కాసముల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా నరేష్

నవతెలంగాణ-గజ్వేల్: అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్ కుమార్ 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించినారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుని పదవి కోసం ఇద్దరు పోటీ చేయగా ఈ పోటీలో నరేష్ కుమార్ గెలుపొందారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నా మీద నమ్మకం తోటి నన్ను గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం శాయశక్తుల నిరంతరం పోరాటం చేస్తానని గ్రామ ప్రజలకు అన్ని విధాల ముందుం టూ కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాములు, వార్డ్ మెంబర్ రాజు, వార్డ్ మెంబర్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

- భారీగా తరలి వచ్చిన భక్తులు
- మల్లన్న నామస్మరణంతో మారుమోగిన మల్లన్న ఆలయం





నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న కోటోక్క దండాలు, సత్తేటి వారాలా మల్లన్న నీకు లక్షోక్క దండాలు కోరమీసాల మల్లన్న నీకు కోటోక్క దండాలు అంటూ భక్తులు శ్రీమల్లికార్జున స్వామిని దర్శించుకొని తరించారు. ఆదివారం కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో నాల్గవవారంకు భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లన్న నామస్మరణంతో ఆలయ ప్రాంగాణాలు మారుమోగాయి. భక్తులు శనివారం అర్ధరాత్రి నుంచి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ఆలయ అధికారులు తెలిపారు. ఆలయప్రాంగణంలోని గంగరేణి చెట్టు రాజగోపురం, రాతిగీరలు, కోడెల స్తంబం తోట బావి, ఎల్లమ్మ కమాన్ బస్టాండ్ ప్రాంగణం. సినిమా టాకిస్ ప్రాంగణం, రాంసాగర్ రోడ్డులోని కుర్మసంఘం వరకు, పెద్దమ్మ ఆలయ ప్రాంగణాలు, మల్లన్న చెరువు పార్కింగ్ స్థలం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఖాళీ స్థలం భక్తుల విడిదితో పూర్తిగా నిండిపోయాయి. మల్లన్నకు మొక్కులు అప్పగించడానికి వచ్చిన భక్తులు స్వామి వారికి తలనీలలు సమర్పించి, పుష్కరినిలో స్నానమానరించి ఒక్కపొద్దులతో మట్టికుండలలో పసుపు బియ్యంతో నైవేద్యం సమర్పించారు. అనంతరం క్యూలైన్లో వెళ్లి మల్లన్నను దర్శించుకున్నారు. దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది. భక్తులకు కావల్సిన ఏర్పాట్లను ఆలయ అధికారు లు, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ హుస్నాబాద్ ఏసీబీ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేవారు.

స్వామి వారి రాగి డాలర్ల విక్రయం ప్రారంభం

స్వామి వారి ప్రతిమ గల రాగి డాలర్ల విక్రయాన్ని ఆదివారం ఈవో రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు స్వామి వారి ప్రతిమ అందుబాటులో ఉండేందుకు రాగి డాలర్ల విక్రయాన్ని ప్రారంభించామన్నారు. 5గ్రాముల రాగి డాలరుకు రూ.70, 2.5 గ్రాముల డాలరుకు రూ.40 చెల్లించి ఆసక్తి గల భక్తులు కొనుగోలు చేయొచ్చన్నారు.



ఘనంగా వేరిటాస్ సైనిక్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ములుగు: వేరిటాస్ సైనిక్ స్కూల్ 1వ వార్షికోత్సవ వేడుకలు ములుగు మండలం వంటిమామిడి (లక్ష్మక్కపల్లి)లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు తెలంగాణ -ఆంధ్ర సబ్ ఏరియా ఎడ్యుకేషన్ డైరెక్టర్ బ్రిగేడియర్ ప్రశాంత్ హల్గేరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్యంలో దేశభక్తి, క్రమశిక్షణ పాత్రను వివరిస్తూ, విద్యార్థులను ప్రేరేపించేలా ప్రసంగించారు. విద్యార్థుల భావి, భవిష్యత్ బాగుండాలంటే చిన్నతనం నుండే క్రమశిక్షణ. దేశ భక్తిని అలవర్చుకోవాలని, పెద్దలు, గురువులు, తల్లిదండ్రుల మాటలను ప్రేరణగా పొందాలని ప్రశాంత్ హల్గేరి స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మానికి చైర్మెన్, ఎక్స్-ఆర్మీ ఆఫీసర్. బి. శేష రెడ్డి నేతృత్వం వహించగా, డీన్ వినోద్ బంగా (రిటైర్డ్ నేవీ కమాండర్), వైస్ ప్రిన్సిపాల్ మనసా చౌదరి పాల్గొన్నారు. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు.. మొదటి వార్షికోత్సవం సందర్భం గా ఆయా విభాగాల్లో చిన్నారుల నుంచి సీనియర్ విద్యార్థుల వరకు వారి వారి ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా అందరినీ ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిం చారు. ప్రస్తుత యువత ఎదుర్కోంటున్న సవాళ్లను కళ్లకు కట్టినట్టుగా వేదికపై చూపించారు.



ఆర్టిజన్ కన్వర్షన్ యాత్రను జయప్రదం చేద్దాం

- టీవీఎస్‌సీ జేఏసీ జిల్లా సంయుక్త కార్యదర్శి రామాగౌని రవికుమార్ గౌడ్



నవతెలంగాణ-దౌల్తాబాద్

విద్యుత్ సంస్థలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీక రిస్తామని తెలంగాణ ఉద్యమం సమ యంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాలని టీవీఎస్‌సీ జేఏసీ జిల్లా సంయుక్త కార్యదర్శి రామగోని రవి కుమర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలోకి రాగానే మీకు పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరణ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇచ్చారన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి14 నెలలు కావస్తున్న మా సమస్యలు పట్టించుకోలేదు. విద్యుత్ సంఘాలను కలుపుకొని జేఏసీగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అలాగే విద్యుత్ శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. జనవరిలో ఐదు రోజులు రిలే దీక్షలు నిర్వహించాం. కానీ ఎలాంటి స్పందనలేని పక్షంలో ఈ నెల 3 నుంచి 11న ఉమ్మడి మెదక్ లో ఆర్టిజన్ కన్వర్షన్ యాత్ర మెదక్ జిల్లాలో మధ్యాహ్నం 12 గంటలకు ఉంటుంది. కావున ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్నటువంటి సంగారెడ్డి మెదక్ సిద్దిపేట్ జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.

శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శన సక్సెస్

- వండర్ బుక్ ఆఫ్ రికార్డ్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కారల ప్రదర్శన అద్భుతంగా సాగింది. లక్ష సూర్య నమస్కారాలు చేయడం లక్ష్యం కాగా 42154 సూర్య నమస్కారాలు చేసి యోగ సాధకులు ప్రపంచానికి ఆరోగ్య సందేశాన్ని ఇచ్చారు. వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు ఇంటర్నేషనల్ రికార్డులో ఈ సూర్య నమస్కారాలు నమోదు చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ ప్రతినిధి జ్యోతి నిర్వాహకులకు సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రారంభమైన శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శన జాతీయస్థాయిలో రికార్డు నెలకొల్పింది. రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు, జాతీయ యోగ మెడలిస్ట్ , ప్రముఖ యోగ గురువు తోట సతీష్ నేతృత్వంలో ప్రదర్శన, రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. 25 ఏండ్లలోపు,పై వయస్సు కలిగిన పురుషులకు ,మహిళలకు వేరువేరుగా పోటీలు జరిగాయి. రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి 1484 మంది యోగ సాధకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఉత్సాహాన్ని ప్రకటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా శారీరక ధ్రుడత్వాన్ని , మానసిక ప్రశాంతతను చేకూర్చుతుందని, మారుతున్న పరిస్థితుల్లో యోగవిద్యను భాగం తీసుకోవాలని సూచించారు . రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లా డుతూ..ముంచుకొస్తున్న ముప్పుల నుంచి యోగ సాధన మాత్రమే మనలను రక్షిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం యోగ విద్యను స్పోర్ట్స్ కోటాలో చేర్చడం వల్ల ఇందులో కృషి చేసిన వారికి ఉద్యోగాల్లో, వివిధ ప్రవేశాల్లో రిజర్వేషన్లు ఉంటాయని పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు, యోగసాధకులకు అతిథులు మెడల్ , సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీ, శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలప్మెంట్ చైర్మెన్ కాసుల మహేందర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ సిద్దిపేట వికాస్, ఎస్ఆర్ ట్రస్ట్ అశ్విత్ రెడ్డి, లోహిత్ సాయి హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ భాస్కర్, జవాన్ గార్డింగ్ సర్వీస్ సతీష్ రెడ్డి, జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు రంగాచారి, తదితరులు పాల్గొన్నారు.

